

కథానిక

"కలకం"

"తాతా! రేడియో ఓటి కొన్నా మొత్తం విదువందలైంది" అని కొడుకు వ్రాసిన ఉత్తరంలోని అక్షరం పంక్తులు చదివేసరికి, రామయ్యపంతులుకు అర్థం కాని ఆనందన వచ్చింది సమాధానం తెసేం తట్ట తాను చెప్పలేని ప్రశ్నలూ ఎదురొచ్చాయి

తప్పు చదివేశేమో అని, కళ్ళజోడు, ఓసారి తుడిచిపెట్టుకునే మళ్ళీ చూచేడు అక్షరాల తాటికాయలంత అక్షరాలతో రేడియో కొన్నాడని వుంది గుమ్మం గడపలో నుంచున్న భార్య, ఆయన యిల్లా యెందుకు అవగాహన లేనట్టు తబ్బిబ్బాడుతున్నారో అని ఖంగారుపడింది అందులో ఏదైనా మంచివార్త లేకపోవడంతో, తనకి ఏ విధంగా ఉపద్రవం చెయ్యాలో తెలియక తడబడుతున్నారు కాబోలు అనుకుంది మనస్సులోని కుతూహలం "అంతా కులాసానా?" అంది

తలూపేడు రామయ్యపంతులు

"మరి" ఇక అడగలేక సంశయించి "అబ్బాయి వ్రాసేడా?"

"అవును ఇప్పుడు మారిన ఇల్లు బాపుం దిట నెలకి ముప్పై రూపాయలు అద్దె ఎలక్ట్రిక్ దీపాలు, ఫైపు, ఒకళ్ళతో సంపర్కం లేకుండానే ఉందట" అని చెప్పేడు ఆమె ఏమిటో లాభీలా అయ్యింది ఇంకా చెప్పుకోరు అన్న భావన అడ్డకట్టు అవడంతో

"అయితే కోని కోడలుకు నవ్వ మొన్న బ్రెజ్జిగా జాలు చేయించేవు కాదూ!"

"అవును"

"మర్చిపోయే పట్టింటివారు ఏమేమి నగలు పెట్టేరే"

"గాండుపేటలు చంద్రహారము, రవ్వల దద్దులు, రెండుజతల గాజులు కట్టుడంకీ, ఓ నెక్లేస్ మూ"

"అయితే ఇవన్నీ తగలపేస్తున్నా ఉన్నమాట"

ఉలిక్కిపడింది ఆమె "ఏమిటండి?"

"ఏమిటేమిటి? రేడియో కొన్నామట అయిదు వందలు పెట్టి"

"ఇంతమాత్రంలో నగలు తగలపెడుతున్నాడని ల్లా అనుకుంటారు వాడి తీరు పాడుపుచేసుకుని, కొనుక్కున్నాడేమో మరి"

"పాడుపు నూరు రూపాయలు ఇస్తాడాయె, ముప్పై అద్దె, ఇంక తిండి, బట్ట, చాకలి మంగలి ఖర్చు"

ఆమె మాట్లాడలేకపోయింది

"రేడియో లేకపోతే గడవదా? మూబ రాగ ఖర్చు చెయ్యకపోతే, దాచుకోకూడదు? ముందుచూపు కొస్తయినా వుండదు"

ఆవిడ మాట్లాడలేదు లోపల్లోపల కొడుకు, చిన్నతనంలో, జరిగే ముచ్చట అన్నీ జ్ఞాపకం తెచ్చుకుంటున్నాడు కదా అన్న భావన ఆనందం కల్గించింది తన జీవితంలో జరిగిన ఆ రోజుల్లో, అని లేకుండా, కష్టాలు ఓర్చుకుంటూ, నేడు మూట గట్టుకున్నారు అదైనా చాలా కొద్దిగానే, అని కావాలన్నా, పరిసరాలు, పరిస్థితులు అనుగుణ్యంగానే ఉండి, కోర్కెలు చంపేసేయి అల్లానే, ఫించనీ పుచ్చుకునేవరకూ జరిగిపోయింది ఇక ఒస్తాయనుకోవడం కూడా వైరితనం లాగే వుంది

కొన్నాళ్ళు చెప్పకూడా మనకుంది ఆయనకు అందరి ఆఫీసర్లులాగా కాస్తో కూస్తో, మంచిమాట చేసుకోమని దానికి ధైర్యం చాలిందికాదు ఆ సమయాల్లో, డబ్బు నిక్కచ్చి వచ్చిన ప్పుడు, లోపల్లోపల దేవేస్తున్నా ఒంటిమీద నగలుతీసి ఆయనకి ఇచ్చింది ఆయన కోసం త్యాగం చేసింది అల్లా నందరొద్దుగానే పుట్టింటి పారు పెట్టినవి, పెళ్ళిలో ఇచ్చిన నగలు మాత్రం మిగిలి, ఇప్పుడూ అల్లానే ఉండిపోయింది ఉండడం అన్నది, ఆక కొడుకులో, వాడి సంసారంలో మార్పు భవించడంతో నెమలే అయ్యింది.

"ఏదో వాడు సంపాదించకుంటున్నాడు లక్ష పెట్టుకుంటున్నాడు. మన్య మీకెందుకూ?" అంది

"సంపాదన!" అంటూనే ఆయన భుజం మీద అంగవస్త్రం వేసుకుని బాబోయ్ వెళ్ళిపోయేడు

కాని ఆవిడకి ఆర్వరంలో వచ్చిన విభిన్న స్వరాలు అర్థంగా లేదు తెల్లబోతూనే నుమ్మానికి అనుకుని అలా దిండుపై ప్రారంభించింది

* * *

గడచిన నెలరోజుల్లోనూ కొడుకు వద్దర నుండి క్షేమ వార్తలు వస్తూనే వున్నై అందులో రామయ్య పంతులు ఇంకేమైనా విపరీతాలు ఒప్పుకోమా అని ఎదురు చూస్తూ [illegible] లేక పోవటకు డబ్బు ఎక్కడి నుండి పుట్టిందా అన్న ప్రశ్న అల్లాగే ఉండిపోయింది

అది ఆలోచించి నపుడల్లా, ఒక్కటి జ్ఞాపకం వచ్చేది స్కూలు ఫైనల్ వరకూ చదివి, ప్రస్తుత నాగరికత అలవాట్లల్లో ఉన్న కోడలు ఎదురుగా వచ్చేది ఈ పిల్ల ఈ నవ్యపంథాలకు, డాబులకు ఏ మైనా త్యాగం చేస్తూ, పూర్వీకులుగా పెట్టిన నగల్ని అమ్మిస్తోందా అన్న సంశయం వచ్చేది దీనికి సమాధానం తెసంతట తాను చెప్పలేక పోయినా, ఇదే నిజమైతే తన కష్టార్జితంగా సంపాదించిన ఆస్తిలో ఒక్కటొంటూ మిగలదని అనుకుని బాధపడ్డాడు

తను కొడుక్కి ఇచ్చిన పెంపకంలో, నాలుగ్గోడల మధ్యపెట్టి, తనలో వుండే ఆలోచనలు, చర్యలు, ఆఖరుగా తను సంపాదించిన ప్రతిష్ఠ, గౌరవం, ఆదర్శం గానే నూరిపోసేడు ఆ ఖరుగా, తను ఏవిధంగా పెళ్ళాన్ని చెప్పు చేతల్లో పెట్టుకుని సంసారాన్ని ఈదేడో కూడా చూపించేడు అల్లాంటప్పుడు, కొడుకు ఈవిధంగా విజృంభించడంలో అర్థం, అవగాహన కావటంలేదు

'తుణికం, ఏమైనా పైపైన లంచాలకు కక్కుర్తిపడుతున్నాడా!' అన్న అపోహకల్లకపోలేదు ఇదినిజమా అన్న సరదేహము వచ్చేది తనకొడుకు ఇలాంటి పని కలలోకూడా చేస్తాడని అనుకోలేదు ఆతలంపు తలచుకోవడంకూడా హృదయం ఒప్పదు తన, నిజాయితీగా ఉండి, గడించినపేరు, పుచ్చుకున్న మెడల్సు, ప్రభుత్వం ఇచ్చిన ఫర్మానాలను, తన కొడుకు చేతుల్లో ఖూనీచేస్తాడని అనుకోలేదు చెయ్యడు అన్న ధైర్యం వుంది వాడుకూడా, తనలాగే ప్రభుత్వం దగ్గర నుండి బిరుదాలుపొందు, తన పేరుకు మెరుగు పెడతాడన్న ఆశతోనే ఉన్నాడు

ఈ భావనల్లోనే, ఇదమిద్ధం, రాలేక, ఉత్తరాలకి జవాబుగానే, 'కాస్త జాగ్రత్తగా వుండు పిల్లాజెల్లా కలిగితే, వాళ్ళసంగతి చూడాలన్న దృష్టిమాత్రం మర్చిపోకు అని' జవాబు వ్రాసేడు

ఆరోజుల్లో అత్తగారికి కోడలు ఉత్తరం వ్రాసింది ఎప్పుడో, మొట్టమొదటిరోజుల్లో క్షేమం వ్రాసేది పునహా ఇప్పుడు వ్రాయడం, ఇద్దర్నీ

కందుకూరి లింగరాజు

ఆశ్చర్యపరచింది ఏంవ్రాసిందో అన్న కుతూహలం, కొడుకు ఏవిపరీతాల్లోకైనా వెళ్ళి డబ్బు తగలేస్తున్నాడేమో అన్న ఆవేదనలో, మందలించుమని వ్రాస్తుందన్న భావన, తను ఇన్నాళ్లు సంపాదించలేని ఈ కొడుకు చర్యలకు కారణం ఉంటుందనే విప్పేడు.

"మొన్ననే మీఅబ్బాయిగారు, ఆరు కేలుపెట్టి, చిన్నకారు కొన్నారు మీరంతా ఒకసారివచ్చి కొన్నాళ్లు ఇక్కడవుండమని కోరుచున్నాను మామగారికి మీకు, నమస్కారాలు సుందరి"

ఇద్దరి బాలికలు నోళ్లోనే అణగారిపోయేయి ఆవార్త గుండెల్లో కుంపటి పెట్టినట్టయ్యింది రామయ్య పంతులు మట్లాడలేకపోయేడు అంతవరకు కొడుకు చర్యల్లో సంశయం అంకురించని ఆమెకు, ఇప్పుడు అంశాళనే కల్గించింది ఆయన నొచ్చుకుని బాధపడడం కడుపులో చెయ్యెట్టి దేవేసినట్టే అయ్యింది దుఃఖంలో కళ్లు చెమ్మగిల్లేయి

ఆమెవాలకం చూస్తుంటే రామయ్యకి ఏం పాలుపోలేదు "అయినా మంచిది. నవ్వుఓపారి కోడల్ని రమ్మని వ్రాయవే" అన్నాడు లోపల్లోపల మాత్రం తను ఆశించిన సమాధానం కోసలు ఉత్తరంలో లేకపోవడంతో చిత్తాచిత్తాగా ఉన్నా, నిరుటిగా ఏనాఒకటి తేల్చుకోవాలన్న ఉద్దేశ్యంలోనే చెప్పేడు

మర్నాడే ఆవిడ కోడలుకు ఉత్తరం వ్రాసింది, శ్రావణమాసం దగ్గరికి ఒస్తోంది నోములు ఇక్కడే నోచుకుని వెళ్ళవచ్చు నని పోస్టులోపడ్డా, లోపల్లోపల అందోళనమాత్రం అల్లాగేవుంది నివురుగప్పిన నిప్పులా

నూటఏభై రూపాయలంటే తగాదు, ఆరువేల రూపాయలుపోసి కారుకొన్నాడంటే నమ్మశక్యంకావటంలేదు ఆమెదటి నోజున అడిగినప్రశ్న జ్ఞాపకం వచ్చింది రెండుపేటల చంద్రహారం, రవ్వలదుద్దులు, కట్టుడంకీ, వగైరాలన్నీ వెళ్ళిపోయి, పసుపుంబోదు, గుర్రపు పూసలు కోడలు పెడలో తయారైయ్యేయి కాబోలు, అనుకుని ఆందోళన పడింది

"ఎక్కడివండి ఈ డబ్బు మీకేమైనా పంపేరా?"

తృళిపడి "నేనా! లేదే సుందరి మెల్లో న్నీ ఆఖరుచేసేడు కాబోలు"

"నిజంగా అంటారా!"

"మరి లేకపోతే ఎక్కడనుండి వచ్చిం ది ఇఖరుకు చిప్పాకర్రా చేతికిఇచ్చేలు న్నాడు పీడిపాలకం"

పదిరోజులూ తిరగకుండానే, కోడలు గుమ్మంలో కాలుపెట్టింది జాకేటప్పుడే పెళ్లో ఏవీ వస్తువున్నాయో ఎన్ని కొడుకు వారించేడో అని రామయ్య పంతులు కళ్ళు బోళ్ళోంచే చూచేడు పెళ్లో పసుపు బొందుకాకుండా నాను తాడు ఇదిగరకుంటే నగలుతో పటక సరులు ఉండడం ఆశ్చర్యపరచింది తాను ఆలోచించిన కొలదీ చీకట్లోకే పెళ్ళుతున్నాడనిపించింది

ఆరాత్రే ఆవిడ ఆతని చెవులో 'కోడలు ఇరవై కాసులు పెట్టి పలకసర్లు చేయించుకుందండీ' అనిపూరించింది ఇక మరంత అయోమయంలో పెట్టింది ఇద్దర్ని కొడుకు చర్యలు, కోడలు నగలలోని కీటకం అర్థం కాకుండానే వుంచింది

రెండు రోజులు గతించిన తర్వాతనే, ఆవిడ, నీ నగలన్నీ మట్టి పట్టేయి వీరాచారి వద్దరకు తీసుకు వెళ్ళి మెరగు పెట్టించి తీసుకు ఒస్తాడు ఇమ్మన్నా!" అని అడిగి ఆయన చేతుల్లో పెట్టింది ఆయన ఒక్క వీరాచారి చేతుల్లోనే కాకుండా మరో ఇద్దరు కంసాబత్తుల చేతుల్లో పరీక్షింపచేసేడు వాళ్లు 'స్వచ్ఛమైన మేలిమి బంగారం' అంటంతో ఇన్నాళ్ళకి గింది

కొడుక్కు ఎక్కడైనా బంగారపు పాతు దొరికివుండాలనుకున్నాడు లేకపోతే తను తొందర తొందరగా పెళ్ళి చేసేందుకు, అప్పుడువున్న కారణాల్లో ఓటిగా ఏ స్త్రీ అయినా ఇచ్చిందేమో. అన్న నీచపు ఆలోచన క్రమ్మింది అది ఆగటంలేదు ఆగినా, తను కలుగచేసుకునే విషయమేకాదు అదృష్టవంతుడు అని అనుకుందా మనకున్నా, పెళ్ళాంకి ఏం నూత్న బాధలు తెచ్చిపెట్టేడో అన్న జాలికల్గింది

ఇంతేగా మనసపడ్డం / ఎందుకో అని ఆత్మ చాలాసార్లు చెప్పినా, పరూహాలం ఒదలటంలేదు తన జీవితంలో అనుభవించా లనుకున్నా, అనుభవించలేక నిర్దయగావున్న విషయాలు, తన్ని ఉర్కి లో ముంచి, విమర్శించి, ఆరాతీసి, కూలాలగా తెలుసుకునేవరకూ ఒదలటం లేదు తన నైతిక పతనస్థితికి తానే నిస్సహాయుడైపడ్డాడు

ఏ లోటూ లేకుండానే శ్రావణమాసం గడచింది ఆ మొట్టమొదటి మంగళవారం నాడు, అత్తగారికి మామగారికి కూడా ఖరీదైన బట్టలుపెట్టి, కోడలు నమస్కరించింది ఆశీర్వదిస్తున్నపుడే, కొడుకు యొక్క ఐశ్వర్యం, అభిమానం, ప్రేమ కూడా ఎదుట తిరుగుతే, కళ్లు చెమ్మగిల్లే ఆశీర్వచనాలు వేసేరు

ఆరోజులు ఆనందంగానే గడిచేయి ఇద్దర్నీకూడా రమ్మని పట్టుపట్టింది నైతలకు కదపాలు వ్రాయించాలని ఒంకతో ఇరువురూ కూడా వెళ్ళనేలేదు వెళ్ళాలి, అసలు విషయాలు కరతలామలకం చేసుకోవాలన్న ఆశ అల్లా ఉండిపోయింది

కోడలు వెళ్ళిపోయింది గడచిన రోజుల్లోని ఓవిధమైన ఆనందాన్ని, ఆవిడ మూటకట్టుకుని వెళ్ళిపోయింది. చిన్నబోయిన ఇల్లుమాస్తుంటే గుండెలు గుబగుబ మన్నాయి.

* * *

రోజులు, నెలలు, వత్సరాలు జరిగేయి ఆ రోజులన్నీ కూడా, కొడుకు అభివృద్ధి నూత్న వస్తువులు కొనడం, కోడలు నగలు చేయించుకోవడం, అన్నీ వింటూ నే వున్నాడు రామయ్యపంతులు పైగా వాళ్లు పంపించే బహుమతులు ఉక్కిరి బిక్కిరి చేసేయికూడాను

తను ఆలోచించే విభిన్న ఆలోచనలు అల్లా వుండిపోయేయి బలహీనతకు నవ్వుకున్నాడు

అనకోకుండానే ఆరోజు, కొడుకూ, కోడలూకూడా పామానుతో దిగడం రామయ్య పంతుల్ని, ఆశ్చర్యానికి కూడా ఆశ్చర్యంలో ముంచింది ఇంత తట్టాబుట్టా సర్దుకుని రావడంలో వున్న భావం ఏమిటో అంతుబట్టలేదు

భోజనాలు అయిన తర్వాతనే, "నన్ను సస్పెండ్ చేసేరు" అన్నాడు

రామయ్య పంతులు ఉలిక్కిపడ్డాడు "సస్పెండ్ చేసేరా?"

"అవును లంచాలు బాగాతిన్నానన్న నేరంమీద"

అంతధైర్యంగా తన ఎదుట కొడుకు మాట్లాడుతాడని అనుకోలేదు "పైగా లంచాలు తిన్నానన్న 'లంచం' అమాక్కు విశేషపట్టికే శరీరం చీమలు ప్రాకినట్టయ్యింది తన కొడుకు, తన నిజాయితీగా వుండి గడించిన పేరంతా నుట్టికలిపేసేవన్న మాట ఎంత క్రూరంగా హృదయం బద్దలైయ్యేట్టుగా తయారయ్యేడు.

"అయితే లంచాలు పుచ్చుకునే, ఈ కార, రేడియో, నగలు అన్నీ సంపాదించేవన్నమాట" కోపంతోనే అన్నాడు

తలూపేడు యాధాలాపంగానే

"నాపేరు, నే సంపాదించిన ప్రతిష్ఠ అంతా గంగపాలుచేసి నా కొడుకు ఉద్యోగంలోనుండి ప్రభుత్వం బర్తరపు చేసేరనిపించుకున్నాను ఇంతకంటే"

"అయితే లంచాలు పుచ్చుకోవడం తప్పంటారా?"

"తప్పా! తప్పున్నరా! నాపేరు" మాటలు సరిపైనని దొరక్క తబడ్డాడు రామయ్య పంతులు.

చిన్నగా నవ్వి "నాన్నారు, నేను లంచాలు తిన్నాను లేకపోతే ఈపాటికి నేనూ చిరుగులుచొక్కాలో, సగం ఆకలితో మాడే వుందును ఈ కాస్త కాలంలోనే ఓ ఇరవై బదు వేలు నిలవ చేసుకున్నా" తన తండ్రి ఎల్లా తీసుకుంటున్నాడో అని చూచేడు

"అయితే నా పేరు, ప్రతిష్ఠ మట కలిపేసన్నమాట" "ఉరిమేడు రామయ్య పంతులు

నెమ్మదిగా నవ్వుతూనే "లేదు దానికి పెరుగులు దిద్దే" అన్నాడు

"మెరుగా!" ఆశ్చర్యంతోనే ఉగేడు

"అవును నాన్నారు నేనే మీకువలె నిజాయితీగా ఉద్యోగంచేస్తే మీ పేరే వుండేదికాదు అది మర్చిపోయేవారు నే ఉండలేదు కాబట్టే ధర్మాశా రామయ్య పంతులుగారు చూచా పేరు ప్రతిష్ఠలు గడించుకున్నారు ఆయన కొడుకు ని ఉద్యోగంలోనుండి లంచాలకు బర్తరపు చేసేరు అంటూనే మీ గుణాల్ని, పేరును మర్చిపోకుండా స్మరించుకుంటారు" అన్నాడు

రామయ్యపంతులుకి ఇంగులో తర్కం అర్థం అయి అనట్టు వుంది కట్టిలో చేరబడి ఈ కీటకాన్ని గురించి ఆలోచించడం మొదలుపెట్టేడు నిజమా కాదా అని



పారీస్‌లో పునరుద్ధరణ కార్యక్రమమును నిర్వహించుటకు ఉద్దేశింపబడినబిల్లుపై వైట్‌హౌస్‌లో ఏప్రిల్ 19 వ తేదీన అధ్యక్షుడు ట్రూమన్ చేవ్రాలు పెట్టుచున్నాడు అధ్యక్షుని వెనుక నిల్చున్నవారు ఎడమప్రక్కనుండి, యూరప్ పునరుద్ధరణ కార్యక్రమ డిప్యూటీ నిర్వాహకుడు హార్డ్ బ్రూస్, జాడ్కీ, విదేశాంగ వ్యవహారముల కమిటీ అధ్యక్షుడు, ఎవరెల్ హరిమన్, కార్యక్రమ నిర్వాహకుడు పాల్ జి హాఫ్‌మన్, సెనేటర్ టాంకానల్లీ విదేశాంగమంత్రి, డీన్‌అచిసన్

ప్రాక్పశ్చిమరాజ్యాల సంఘర్షణ

రష్యా తగులాయి

లందు ఏదో ఒక విధముగా సమాధాన పడకలేనన్న ఆపక్షియన్ను బర్లిన నగర దిగ్బంధనను తొలగింపలేనను సంకల్పమున్నూ రష్యాకు కలిగినది దీనిని బట్టి చూడగా, యూరోపుఖండమందు యుద్ధానంతరం సాగింపబడిన సంఘర్షణలో ఇంత వరకు రష్యాకు పరాభవమైనదని విదితమవుచున్నది రాజకీయ తంత్రములో ఆట సాగలేదు సైనిక తంత్రముల సాగించుటకు మనస్కరించుటలేదు. అందువల్ల సంప్రతింపుల సమాలోచనల రంగంలోనికి రష్యా దిగింది జర్మనీలోని ప్రజలను తన రాజకీయ వ్యూహములచేత ఆకర్షించవలెనని రష్యా ప్రయత్నించి విఫలమైనందున రాయబారాలవల్లను, సంప్రదింపుల వల్లను సాధింపదలంచినది

విముఖ భావముతో క్షీణించుట మూలంగా ఇంతకాలమునుండియు సాగించిన స్తంభనయుద్ధమువల్ల ఒక విషయము ప్రత్యక్షంగా బుజువైనది రష్యనాశ్రితములు కానటువంటి యితర యూరోపియను రాజ్యములలోనికి రష్యా గాని యూరోపులోని కమ్యూనిస్టులుగాని విస్తరించి విజృంభించుటకు కావలసిన ఉన్నత ప్రబోధ సాధనముగాని రాజకీయ ఆర్థిక తంత్రాంగం గాని వారికి లేదని బుజువైనది ఈ విషయం రష్యాకు బోధపడింది రష్యను పత్రికలు యీ విషయమై మథనపడుచున్నవి రష్యను ప్రభుత్వము యిటీవల చేసిన ప్రకటనలు గాని, స్వదేశానికిన్ని ఆశ్రిత రాజ్యాలకున్న వర్తించు నిమిత్తమై యిటీవల కానింపబడిన చట్టములన్నూ పశ్చిమరాజ్యాలనుండి రష్యాను వేరు చేయుటకారకై ఉద్దేశింపబడియున్నవి

ఆయన మొఖంలో కనుపించే బాధ, కుమిలింపు కొంచెం కదలించినా "అయితే లంచాలు పుచ్చుకోవడం తప్పంటారా?"

"తప్పా! తప్పున్నరా! నాపేరు" మాటలు సరిపైనని దొరక్క తబడ్డాడు రామయ్య పంతులు.

చిన్నగా నవ్వి "నాన్నారు, నేను లంచాలు తిన్నాను లేకపోతే ఈపాటికి నేనూ చిరుగులుచొక్కాలో, సగం ఆకలితో మాడే వుందును ఈ కాస్త కాలంలోనే ఓ ఇరవై బదు వేలు నిలవ చేసుకున్నా" తన తండ్రి ఎల్లా తీసుకుంటున్నాడో అని చూచేడు

"అయితే నా పేరు, ప్రతిష్ఠ మట కలిపేసన్నమాట" "ఉరిమేడు రామయ్య పంతులు

నెమ్మదిగా నవ్వుతూనే "లేదు దానికి పెరుగులు దిద్దే" అన్నాడు

"మెరుగా!" ఆశ్చర్యంతోనే ఉగేడు

"అవును నాన్నారు నేనే మీకువలె నిజాయితీగా ఉద్యోగంచేస్తే మీ పేరే వుండేదికాదు అది మర్చిపోయేవారు నే ఉండలేదు కాబట్టే ధర్మాశా రామయ్య పంతులుగారు చూచా పేరు ప్రతిష్ఠలు గడించుకున్నారు ఆయన కొడుకు ని ఉద్యోగంలోనుండి లంచాలకు బర్తరపు చేసేరు అంటూనే మీ గుణాల్ని, పేరును మర్చిపోకుండా స్మరించుకుంటారు" అన్నాడు

రామయ్యపంతులుకి ఇంగులో తర్కం అర్థం అయి అనట్టు వుంది కట్టిలో చేరబడి ఈ కీటకాన్ని గురించి ఆలోచించడం మొదలుపెట్టేడు నిజమా కాదా అని

రష్యా కల్పించిన ఒక ప్రత్యేక సంస్కృతిని ప్రత్యేక సాంకేతిక విధానమును పురస్కరించుకొని, ఒక సర్వస్వతంత్ర రాజ్యమండలిని ఏర్పాటుచేసికొనుట కాక పశ్చిమను ఇటీవల రష్యా అనుసరించుచున్నది రష్యాకు కొన్ని నూతన సిద్ధాంతములు కలవనియు, ఈ నూతన సిద్ధాంతములను యితరులకు బోధపరచగల శక్తిగాని యుక్తిగాని తనకు గలదనియు, పశ్చిమరాజ్యాలను ఆరీతిగా ఒప్పించి తన పద్ధతిలోనికి మార్చుకొనగలవనే ఆత్మవిశ్వాసము రష్యాకు ఉన్నయెడల, యిప్పు డవలంబించుచున్న ధోరణిని రష్యా అవలంబించుట అసంభవమయ్యేది రష్యా అవలంబించుచున్న మార్గమే చాలా ఉత్తమోత్తమమైనదనే భావము స్టాలినుకు ఉన్నట్లయితే, ఇతర ప్రపంచయుతో సంబంధంలేకుండా ఆతడు రష్యాను విదీయడు తన సిద్ధాంతములను వ్యాపింప జేసిదివారిని ఇతర రాజ్యాలకు అతడు తప్పక పంపియుండెడివాడు రష్యాలో జరుగుచున్న విషయములను చూచుటకై విదేశాలనుండి ప్రేక్షకులను అతడు రష్యాలోనికి రానిచ్చెడివాడు అతడి పరిస్థితులను కనులార చూచినవారు ఇతర ప్రాంతములకు వెళ్లి దిగ్విజయంగా రష్యను పద్ధతులను వ్యాపింపజేసేవారు రష్యా రాజ్యంలోనికి విదేశీయులకు ప్రవేశారకాశం, ఇప్పు డున్న విధంగా కాకుండా, యథేచ్ఛగా ఉండేది

ఐరోపా ఖండంలోని యీ క్రొత్త మార్పులు ఆసియాఖండ భవిష్యత్తును నిర్ణయించు నట్టివై యున్నవి. యూరోపు ప్రకంపనలే ఆసియా చాలా పేదస్థితిలో వెనుకబడి యున్నది కాని, యూరోపు ఖండం భిన్నత్వమైనంతగా ఆసియా ఖండం కాలేదు ఆసియాఖండంలోని పురాతన సంస్కార జీవనదులింకను కలుషితము కాలేదు చైనాలో ఉద్భవించిన కన్ఫ్యూసియన్‌వంటి మహా వేదాంతిగాని, బుద్ధుడు, ఏసుక్రీస్తు, గాంధిమహాత్ముని వంటి అవతార పురుషులుగాని అయిరోపాఖండములో ఎప్పుడును ఉద్భవించియుండలేదు అతి ప్రాచీన ఆధ్యాత్మిక సంస్కారసంపదకు వారసత్వాధికారము వహించిన ఆసియా ఖండరాజ్యములు ప్రజాక్షేమాభివృద్ధినే లక్ష్యముగాగల్గిన జాతీయప్రభుత్వములు కలవై, ప్రాత సామ్రాజ్యాధికారములను త్వరలోనే తొలగద్రోసినవై కొత్త సామ్రాజ్య తత్వములచే బంధింపబడజాలవు

పశ్చిమరాజ్యాలను కేవలం అనుకరించకుండా, పశ్చిమరాజ్యాలనుండి కొన్ని విషయములను నేర్చుకొనేయెడల ఆసియా ఖండం, భయపడవలసిన ప్రమేయమేమీ లేదు జపానుదేశం పాశ్చాత్యులను అనుకరించింది ఆఖరుకు అడుగంటింది పాశ్చాత్య పరిక్రమాభివృద్ధిని పారిశ్రామిక ప్రావీణ్యమునకును పోటీరుకార్లు నిర్మాతయను హెన్రీ ఫోర్డును ఆదర్శప్రాయంగా తీసికొనేయెడల, పోర్డున్నూ గాంధీయున్ను ఏకతత్వంగా మిళితమైనట్లయితే సర్వసమాన స్వాతంత్ర్యం లభిస్తుంది ఈ మాట ఎప్పటికీ కొందరికి విపరీతంగా కన్పిస్తుంది పోర్డుతత్వానికి, యంత్రశాలలకు గాంధీజీ ప్రతికూలుడని వారిఅభిప్రాయం కాని, గాంధీ అటువంటివాడు కాదు "యంత్రములనేవి పూర్తిగా మీకు పరికరావా?" అని ఒకసారి గాంధీజీని ప్రశ్నించి యుండిరి అందుకు గాంధీజీ యిట్లు జవాబువ్రాసెను "మానవ శరీరమే ఒక సునిశితమైన యంత్రమై యుండగా నేను యంత్రాలకు ప్రతికూలుడనై ఎట్లుండగలను? రాట్నము కూడా ఒక విధమైన యంత్రసాధనమే పన్నుపట్టుకొనెడి పుల్లకూడా ఒకయంత్ర సాధన పరికరమే నేను అధిక్షేపించేది యంత్రవ్యామోహమేగాని, యంత్రాన్ని కాను యంత్రాల ఉపయోగంవల్ల కాలం కలిసివస్తుంది శ్రమ తగ్గుతుంది. కాని, యీ విధంగా శ్రమతగ్గడం, కాలం కలిసివచ్చడం మానవులందరికీ ఉండాలి. కాని ఏ కొద్ది మందికో కలిసివస్తే చాలునని నేను వాదించను అయిశ్వర్యం ఏ కొద్దిమందివద్దనో మూడ్డకట్టకొని వారిహస్తగతమై యుండకూడదు, అందరికీ అది హస్తగతమై యుండవలెనని నేను కోరుచున్నాను అని గాంధీజీ నొక్కివక్కాణించెను

పోర్టువంటి వారివేతులలో నుండి దానిని విముదల చేయించుటకు పశ్చిమ లోకంలో గాంధివంటి పురుషుడు పుట్టలేదు. ప్రాచ్యలోకానికి గాంధీ అవతరించెను కనుక, అవట పోర్డు అవతరించుటకే భయము లేదు కాబట్టి ప్రాచ్యదేశాలవారు తమ అనూనిక ప్రాచీన ఆత్మసంస్కృతియందు విశ్వాసంగలవారై తదనుగుణంగా ప్రవర్తించిన యెడల పాశ్చాత్య ప్రభావమువల్ల తమకు ముప్పు కలుగునని ప్రాచ్యలోకము భయపడనక్కరలేదు

తగ్గింపుధరల అమ్మకం

మాడరన్ స్విస్ వాచీలు ప్రతీది 3 ఏండ్ల గ్యారంటీ నిర్దుష్టమైన సర్వీసు స్టాపు కొద్దిగా వుంది మీ ఆర్డర్లు ఇపుడే పంపండి

నెం 2 రౌండ్ (సైజు 10½)

2 రాళ్ల క్రోమియం 19 8 రోల్డ్‌గోల్డు 22-
15 34/ 44 8

నెం 3 సెంటర్ సెకండ్ (సైజు 10½)



5 రాళ్ల క్రోమియం 21 8 రోల్డ్‌గోల్డు 25 8
15 40/ 54-

నెం 5 రెక్టాంగులర్ షేప్ (సైజు 7¾)



5 రాళ్ల క్రోమియం 36/ రోల్డ్‌గోల్డు 40
15 " 50 8 60 8
17 " రోల్డ్‌గోల్డు స్పెషల్ 85 8

నెం 6 టాన్యూ (సైజు 8¾)

5 రాళ్ల క్రోమియం 36/ రోల్డ్‌గోల్డు 40
15 " 50 8 60 8

నెం 8 టీలకు (సైజు 5¼)



5 రాళ్ల క్రోమియం 36/ రోల్డ్‌గోల్డు 44
15 రోల్డ్‌గోల్డు స్పెషల్ 61 8
16 " 18 క్యా॥ సాలిడ్ గోల్డు 108

అలారం సైంపిను

స్విస్ 18 యాంగ్లీషు 20 సెంటర్ సెకండ్ 20 ఉచితము: అమెరికన్ వాల్‌థింగ్ కౌంటెన్ కలం (1 నం॥ గ్యారంటీ) ఒకేసారి 2 గడియారములు ఆర్డరిచ్చినవారికి ఉచితంగా ఎంపికచేసి వీ పీ ఆర్డర్లు అంగీకరింపబడును ప్యాకింగ్ పోస్టేజి ఉచితము

EASTERN SALES (Watches) Depot
No 12.23 Sadashiv Lane
Post Box No. 3607, Bombay 4